# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

**విజయవాడ,**
**తేది : 4 జనవరి, 2022**

ఢిల్లీ చుట్టూ ప్రదక్షణాలు చేస్తే హక్కులు సాధించుకోలేమని అన్ని పక్షాలను కూడగట్టి కేంద్రం వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. నిన్న ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనపై ఆయన స్పందిస్తూ 32 మంది త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి ఒక్క మాటకూడా మాట్లాడకపోవడం రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందని పేర్కొన్నారు. గత పది మాసాలుగా విశాఖ ఉక్కు కార్మికులు, వారికి మద్దతుగా రాష్ట్ర ప్రజలు నిరంతర ఆందోళనలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి ఈ విషయాన్ని ప్రధానమంత్రి వద్ద ప్రస్తావించకపోవడం గర్హనీయం. తక్షణం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకత్వాన్ని వెంటబెట్టుకొని ముఖ్యమంత్రి ప్రతినిధి వర్గాన్ని తీసుకుపోయి ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే రాజధాని నిర్మాణానికి నిధుల గురించి కూడా ప్రస్తావించలేదు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి కేంద్రం నుండి నిధులు రాబట్టి వెంటనే పూర్తి చేయాలి.

రెండున్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి పదే పదే ప్రధానిని, హోంమంత్రిని కలిసి విజ్ఞాపనలు చేస్తున్నప్పటికీ వారిలో వీసమెత్తు స్పందన లేదు. రాష్ట్రం పట్ల కేంద్రం వివక్షతను ప్రదర్శిస్తూనే ఉంది. ఈ విద్రోహాన్ని ఎదుర్కోకుండా ఢిల్లీ చుట్టూ ప్రదక్షణాలు చేసి ప్రత్యేక హోదా సాధించుకోలేమని, కేంద్ర ప్రభుత్వంతో పోరాటాలకు సైతం సిద్ధపడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని కోరారు. అన్ని పక్షాలు కలిసికట్టుగా రాష్ట్రం హక్కులకోసం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

జె. ప్రభాకర్

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి